ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 18-03-2026 సంపుటి : 1 సంచిక :270 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం



- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి

## శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు


### యాగప్రవేశంతో ప్రారంభం



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు.

## ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవు.. ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు చేపట్టండి..

గ్యాస్ సరఫరా పై ప్రజలు ఆందోళన కు గురవ్వకుండా చర్యలు తీసుకోవలన్నారు సీఎం చంద్రబాబు... ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.. సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవని.. ఆస్పత్రులకు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎం చంద్రబాబు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా, ప్రజలు ప్యానిక్ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో మరింతగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరించే అంశంపై దృష్టిసారించాలన్నారు. సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. త్వరలోనే మరికొన్ని మెట్రిక్ టన్నుల గ్యాస్ అందుబాటులోకి రానుందని చెప్పారు. అందువల్ల రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలు వంటి ముఖ్య సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## భారత్‌కు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'..

### రేపు 'జగ్ లాడ్కీ' రాక!



## 18న జూన్ నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల



## ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలి



రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



హైదరాబాద్: ప్రముఖ రచయిత, 'నాగేటి సాల్లల్ల నా తెలంగాణ' అంటూ తెలంగాణ ఆత్మను పలకరించిన అక్షర యోధుడు నందిని సిధారెడ్డిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రాసిన అనిమేష కవితా సంపుటికి ఈ పురస్కారం లభించింది. కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులే ఇతివృత్తంగా దీన్ని రచించారు. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గానూ పని చేశారు. తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని తన కలం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి.. తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తిమంతమైన పాటల ద్వారా చాటూతూ.. తెలంగాణ ఉద్యమానికి ఓ గొప్ప ఊపునిచ్చారు.

## ఇరాన్‌పై దాడులకు మోదీ పర్యటనకు ఏ సంబంధం లేదు: ఇజ్రాయెల్ రాయబారి





ఇరాన్‌పై దాడులకు ప్రధాని మోదీ పర్యటనకు మధ్య ఎలాంటి సంబంధం లేదని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ వెల్లడించారు. ఈ దాడులు, మోదీ పర్యటనకు లింక్ చేస్తూ జరుగుతోన్న చర్చను తోసిపుచ్చారు. ఈ మేరకు సోమవారం జాతీయ వార్తా ఏజెన్సీతో మాట్లాడారు."ప్రధాని మోదీ పర్యటనకు ముందే మా ప్రాంతంలో పరిస్థితులు అస్థిరంగా ఉన్న సంగతి తెలిసిందే. మోదీ వెళ్లిన 2 రోజుల తర్వాత ఈ ఆపరేషన్ చేపట్టేందుకు మాకు అవకాశం లభించింది" అని అజార్ పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత ఫిబ్రవరి 25-26 తేదీల్లో భారత ప్రధాని ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా బెంజమిన్ నెతన్యాహుతో పలు అంశాలపై చర్చలు జరిపారు. ఆ తర్వాత రెండు రోజులకు ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

**హర్మూజ్ వద్దకు రండి: ట్రంప్ పిలుపు.. రాలేమన్న మిత్రులు**

ఈ పరిణామాలపై ఇటీవల కాంగ్రెస్ విమర్శలు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల పెరుగుదలకు భారత్ మద్దతు ఉందన్న భావన ప్రధాని పర్యటన కలిగిస్తోందని హస్తం పార్టీ నేత సల్మాన్ ఖుర్షీద్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

**నెతన్యాహు జీవించే ఉన్నారు..**

నెతన్యాహు ప్రాణాలు కోల్పోయారంటూ నెట్టింట్లో ప్రచారం జరుగుతోంది. దానిని అజార్ తోసిపుచ్చారు. తమ ప్రధాని జీవించే ఉన్నారని వెల్లడించారు. ఆయన ఒక కాఫీ షాప్‌నకు వెళ్లిన వీడియో ఏఐది కాదని, నిజమైనదేనని తెలిపారు. ఈ యుద్ధం వేళ పెద్దఎత్తున అసత్య ప్రచారం చక్కర్లు కొడుతోందన్నారు.

**అలీ ఖమేనీ విమానం ధ్వంసం: ఇజ్రాయెల్ వెల్లడి**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. నిన్న రాత్రి మెహ్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌పై జరిగిన దాడిలో మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి చెందిన వ్యక్తిగత విమానం ధ్వంసమైనట్లు నెతన్యాహు సేనలు వెల్లడించాయి.

# జిల్లాను అభివృద్ధి బాటలో నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళిక

- ప్రభుత్వ సేవలపట్ల ప్రజలకు మరింత మేలు జరిగేలా, ప్రజల సంతృప్తి స్థాయి మరింత పెంచడంపై ప్రత్యేక దృష్టి
- జిల్లాలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు
- ఏలూరు కార్పొరేషన్ లో పారిశుద్ధ్యానికి అదనంగా 50 మంది సిబ్బంది
- రాష్ట్రంలో గృహ వినియోగదారులకు గ్యాస్ పంపిణీలో ఎటువంటి కొరతా లేదు
- పీడీఎస్ రైస్ బ్లాక్ మార్కెట్ కు తరలించే వారిపై కేసులు
- నియోజకవర్గ స్థాయిలలో 'సదరం' క్యాంపుల నిర్వహణ
- పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలోనూ అభివృద్ధి బాటలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా ఒక ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళతామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం జిల్లాలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అధికారులతో జిల్లా అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలపై సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ జిల్లా పరిస్థితులకు అనుకూలమైన ఉద్యానవన పంటలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో జిల్లాను అభివృద్ధిలో 5 నుండి 3వ స్థానంలో నిలిపామన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా, ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ఐవిఆర్ఎస్ విధానం ద్వారా అభిప్రాయాలను తెలుసుకుంటున్నదన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధిపై సమీక్షించనున్న దృష్ట్యా ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేందుకు, ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకోవలసిన చర్యలు, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కనెక్షన్లు, పంచాయతీ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఆర్టీసీ బస్టాండ్లు, అన్న కేంటీన్ల నిర్వహణ, పెన్షన్ నమోదు, పాఠశాలలు, వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. జిల్లాల్లో ప్రజల సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్న ప్రభుత్వ సేవల విభాగంలో ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచడంపై తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. రైతాంగానికి అవసరమైన సాగునీటికి సంబంధించి పంట కాల్వలు మరమ్మత్తులు, నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలల నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి సమాన ప్రాధాన్యతను ఇస్తున్నారని, జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి బాటలో నిలిపేందుకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు ఏర్పాటుచేసే పారిశ్రామికవేత్తలు భూములు గుర్తించడం, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు, ఎంఎస్ఎంఈ పార్కులు, యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు ఆ ప్రాంత యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందుతాయన్నారు. అదేవిధంగా జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు "టెంపుల్ టూరిజం సర్క్యూట్" ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పాపికొండల ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, ఐ.ఎస్. జగన్నాథపురంలోని లక్ష్మి నరసింహస్వామి కి వెళ్లే రహదారిని 2 లైన్ల నుండి 4 లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య అందేందుకు ఆసుపత్రులకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలందేలా వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ తో చర్చించామన్నారు. వంట గ్యాస్ కొరత,పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం- మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరతా లేదని, ప్రజలు ఆందోళనతో అవసరానికి మించి గ్యాస్ బుక్ చేసుకుంటున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్రంలో సగటున 2. 8 లక్షల వంట గ్యాస్ బుకింగ్లు నమోదైతే, ప్రస్తుతం 3 లక్షల వరకు బుకింగ్లు జరుగుతున్నాయన్నారు. ఏలూరు జిల్లాలో సగటున 12 వేల నుండి 14 వేల వంట గ్యాస్ బుకింగ్లు ఉంటె, 50 వేల వరకు గ్యాస్ బుకింగ్ నమోదయ్యాయన్నారు. ఈనెల 20వ తేదీన విశాఖపట్టణం నకు పోర్ట్ నకు వంట గ్యాస్ నౌక చేరుకుంటున్నదన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందిస్తూ పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసేవారిపై 6ఏ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలలో కూడా మార్పు రావాలని, ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ప్రజలకు అందించేందుకు కేజీకి 52 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నదని, ప్రజలు ఆ బియ్యాన్ని వినియోగించుకోవాలని, అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వంట నూనె, టీ పొడి వంటి ఆహార పదార్ధాల కల్తీలపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందిస్తూ ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాలలో ఆహార పదార్థాలు కల్తీలపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 59 ఫుడ్ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రాలకు వ్యయప్రయాసలతో రానవసరం లేకుండా జిలాల్లో నియోజకవర్గాల స్థాయిలో సదరం క్యాంపులు నిర్వహించి విభిన్న ప్రతిభావంతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్లు, ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవి,
వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసుల్లో అక్రమ రవాణాపై ఏఎస్పీ ఆకస్మిక తనిఖీలు

- పట్టణంలో అక్రమ రవాణాను అరి కట్టడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిఘా.

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత .ఆర్ మంగళవారం పట్టణంలోని పలు ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ ట్రాన్స్‌పోర్ట్ యజమానులకు ,సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ప్రతి ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం లోపల,వెలుపల తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,వీటి దృశ్యాలను కనీసం 30 రోజుల పాటు భద్ర పరచాలని ఆదేశించారు.అనుమానాస్పదంగా ఉన్న పార్శిళ్ల ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,గంజాయి, మద్యం, నిషేధిత గుట్కా, బాణాసంచా వంటి అక్రమ వస్తువుల రవాణాకు తావు ఉండకూడదని హెచ్చరించారు.వస్తువులను బుక్ చేసే, స్వీకరించే వ్యక్తుల ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డుల నకలును తప్పనిసరిగా సేకరించాలన్నారు. ప్రతిరోజూ వచ్చే, వెళ్లే లోడ్ వివరాలను, వాహన నెంబర్లు,డ్రైవర్ల వివరాలను స్పష్టంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.ఏఎస్పీ మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ ముసుగులో ఎవరైనా అక్రమ



రవాణాకు సహకరించినా లేదా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.యజమానులు కేవలం లాభాల కోసమే కాకుండా, సమాజ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని,ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు బల్క్ ఆర్డర్లు లేదా అనుమానాస్పద వస్తువులను బుక్ చేయడానికి వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని, నిరంతరం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏఎస్పీ స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ ఎం.వి. సుభాష్, ఎస్.ఐ వీర ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అకాడమీలో ఏ.ఐ.పై ఏలూరు జిల్లా ఎస్పీ ప్రసంగం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



నేర పరిశోధన,పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ లో ఉన్నత స్థాయి వర్క్ షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని, నేర పరిశోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.) పాత్ర,సాంకేతికతలో పోలీసింగ్ లెర్నింగ్ వినియోగం అనే అంశాలపై కీలక ప్రసంగం చేశారు.పోలీస్ వ్యవస్థలో సాంకేతికతను జోడించడంలో తనకున్న అపార అనుభవంతో ఏ.ఐ. ద్వారా నేర పరిశోధనలో ఎటువంటి విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చో ఎస్పీ వివరించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతికత లను ఇన్వెస్టిగేషన్ అధికారులు ఎలా ఉపయోగించాలో ఆయన వివరించారు.డేటా విశ్లేషణ ద్వారా నేరాలు జరగక ముందే వాటిని పసిగట్టడం, అధునాతన పరికరాల ద్వారా డిజిటల్ సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించడంపై ఆయన మొగ్గు చూపారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సీనియర్ పోలీస్ అధికారులతో పోలీసింగ్ టెక్నాలజీలోని మెళకువలను, తన క్షేత్రస్థాయి అనుభవాలను పంచుకున్నారు.జాతీయ స్థాయి అకాడమీలో ఎస్పీ ప్రసంగించడం పట్ల ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆయన చేపట్టిన సాంకేతిక విప్లవం నేడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పేర్కొన్నారు.

# పాము కాటుకు బాలుడు మృతి

- పామును చంపిన గ్రామస్తులు.

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



పాము కరవడంతో ఓ గిరిజన బాలుడు మృతి చెందిన ఘటన మంగళవారం వేలేరుపాడు మండలం జిన్నెలగూడెం గ్రామంలో చోటుచేసుకుంది.ఆ గ్రామానికి చెందిన తురసం లక్ష్మి,రవి దంపతులకు ఇద్దరమ్మాయిలు, మూడేళ్ల బాబు ధనుష్ ఉన్నారు.తల్లిదండ్రులు రోజువారీ కూలీ పనులకు వెళ్తూ ఆ బాలుడికి కాపలాగా బామ్మ ను పెట్టారు.ఈ లోగా తరుముకుంటూ వస్తున్న పాము నుండి కాపాడుకునే ఉద్దేశ్యంతో ఓ కప్ప ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న బాలుడి మీదుగా దూకి ఇంట్లో ఓ మూలన దాక్కుంది.అతివేగంగా కప్పను వెంబడిస్తూ ఇంట్లో కి దూరిన పాము అడ్డుగా ఉన్న బాలుడిని కరిచింది.ఆ వెంటనే పాము బామ్మ కాలుకి చుట్టుకుంది.బామ్మ కాలును విదిలించడంతో పాము ఇంటి బయట పడింది.ఇరుగుపొరుగువారు ఆ పామును కర్రలతో కొట్టి చంపివేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు ఇంటికి వచ్చి మృతి చెందిన బాలుడిని చూసి బోరునవిలపించారు.స్థానికులు ఈ ఘటన ను రెవిన్యూ అధికారులకు తెలియజేశారు.ఆ బాలుడి మృతి తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ గారి పర్యటన

- ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్, ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్.

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఏలూరు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం కార్యక్రమాల నిమిత్తం మంగళవారం ఏలూరుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మంత్రి నాదెండ్లకు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి వారికి ఘన స్వాగతం పలికారు. ఇంకా స్వాగతం పలికిన వారిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు , పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , కైకలూరు ఎమ్మెల్యే శ్రీ కామినేని శ్రీనివాస్, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి , జేసి అభిషేక్ గౌడ్ , డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర వడ్డీల సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన నాయకులు నారా శేష , కొఠారు ఆదిశేష పలువురు ఉన్నతాధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బాలికల హైస్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలును పరిశీలించిన ఎమ్మెల్యే అరిమిల్లి.

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



తణుకు పట్టణంలోని జాస్తి సీతామహాలక్ష్మి బాలికల (గర్ల్స్ హై స్కూల్) ఉన్నత పాఠశాలను మంగళవారం తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంట విధానం వంటి అంశాలను విద్యార్థినులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నాను. అదేవిధంగా పాఠశాలలోని సౌకర్యాలు, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులపై కూడా దృష్టి సారించి, ఎలాంటి లోపాలున్నా తెలపాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు.

# పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాల మేరకు పౌష్టికాహార తనిఖీ

గాయత్రి వార్తలు



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సూచనల ప్రకారం పామూరు మండలం రావిగుంటపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను స్థానిక నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహార నాణ్యతపై సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

?ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించకూడదని వారు స్పష్టం చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు.?ఈ కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, రావిగుంటపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు, పార్టీ నాయకులు గుర్రంకొండ వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో MLA ఇంటూరి భేటీ



గాయత్రి వార్తలు

ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు , జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి తో... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ అయ్యారు. కందుకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సిబ్బంది తగినంతమంది లేరని, వీఆర్వో సహా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ కారణంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అనేక ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. వీలైనంత త్వరగా రెవిన్యూ శాఖలో ఖాళీలు భర్తీచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఇంకా నియోజవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి వారితో చర్చించారు. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

గాయత్రి వార్తలు

కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం మహిళా దినోత్సవం 20 రోజుల కార్యక్రమంలో భాగంగా చుండి అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ వర్కర్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే సునీత ఏఎన్ఎం లావణ్య సచివాలయం సిబ్బంది జ్యోత్స్న, సుప్రజ అతిథులుగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ లబ్ధిదారులందరూ అంగన్వాడి సెంటర్లో లభించే సేవలు అందరూ వినియోగించుకోవాలని,బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు అనర్థాల గురించి వివరించారు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎక్కడైనా జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని అమ్మాయికి 18 సంవత్సరాల నిండకుండా అబ్బాయికి 21 సంవత్సరం నిండకుండా వివాహం చేయకూడదని అవగాహన కల్పించడం జరిగినది. ఏఎన్ఎం లావణ్య మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వాక్సిన్ ఎలిజిబుల్ ఉన్న సంబంధిత బాలికల తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించాలని భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేయడం జరిగినది. అనంతరం జ్యోత్స్న, సుప్రజ మాట్లాడుతూ అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని బాల్యవివాహాలు జరగకుండా చూడాలని తెలియజేయడం జరిగినది అంగన్వాడి కార్యకర్త చేతుల పరిశుభ్రత సరియైన పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునీత ఏఎన్ఎం లావణ్య యం ఎల్ హెచ్ పీ శిరీష, ఆశ అంగన్వాడి వర్కర్స్ జ్యోతి, రాజ్యలక్ష్మి అంగన్వాడి హెల్పర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# రాత్రంతా నమాజులు, జికీర్‌లతో మారుమోగిన మసీదులు

శ్రీకాళహస్తి, మార్చి 17, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత ప్రాముఖ్యత గల షబ్బె ఖదర్ సందర్భంగా పట్టణంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నగర్చిపాల్యం ప్రాంతంలోని మస్జీద్ ఎ ఉమర్లో వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా భక్తులు రాత్రంతా జాగారం చేసి నమాజులు, జికీర్‌లతో ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. ఉదయం సహారీ విందుతో ఉపవాసాన్ని ప్రారంభించారు. పట్టణంలోని మసీదులు దీపాల కాంతులతో అలంకరించబడగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.పట్టణవ్యాప్తంగా సుమారు 21 మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రార్థనలు నిర్వహించారు. "లాయిలాహ ఇల్లల్లా" నినాదాలతో భక్తులు ప్రార్థనలు చేయడం కనిపించింది. షబ్బె ఖదర్ రాత్రిని వెయ్యి నెలల కంటే గొప్పదిగా భావించి ఖురాన్ పఠనం, ప్రత్యేక




ప్రార్థనలు చేశారు.మస్జీద్ ఎ ఉమర్ సహా పలు మసీదుల్లో హాఫీజులు ఖురాన్ పఠనం చేసి భక్తులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శ్రీకాళహస్తిలో షబ్బె ఖదర్ వేడుకలు భక్తి పూర్వకంగా కొనసాగాయి.

# కారాకొల్లు రోడ్డుపైనే కల్లు విక్రయాలు

## - పట్టించుకోని అధికారులు

తొట్టంబేడు, మార్చి -17, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం



తొట్టంబేడు మండలంలోని కారా కొల్లు గ్రామానికి వెళ్లే రోడ్డుపై బహిరంగంగా కల్లు విక్రయాలు యదేచ్ఛగా చేస్తున్నారు. దీంతో మందు బాబులు రోడ్డుపై వచ్చే మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు మహిళలు వాపోయారు . గతంలో కలువిక్రయాలు గ్రామ శివారు ప్రాంతాల్లో కల్లు విక్రయాలు చేసేవారని అయితే రోడ్డుపైనే కల్లును బహిరంగగా విక్రయిస్తుండడంతో మహిళలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థుల పట్ల మందుబాబులు అసహ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో కల్లు,మద్యం వ్యక్రయాలను కలువిక్రయాలను అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి నుండి కారాకొల్లు గ్రామం వరకు సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న వారి స్వగృహాలకు వెళ్లే మహిళలు మందుబాబుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వున్నారని స్థానికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని రోడ్డుపై కల్లు విక్రయాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇఫ్తార్ విందులో పోలవరం ఎమ్మెల్యే

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



రంజాన్ మాసంను పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి గ్రామంలోని మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు.మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు, సోదరులు హృదయపూర్వకంగా స్వాగతం పలికడమే కాకుండా ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, పరస్పర స్నేహభావాన్ని మరింత పెంపొందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి ప్రతీక అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ సర్పంచ్ సరియం రాజు, సరియం ముత్యాలరావు, కొప్పుల శ్రీకాంత్,కోలా మధు,పాలోజి పండు,నారగాని నరేంద్ర,జిలుగుల శివ, సొంటి రామకృష్ణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ చాప రవి,టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సోమసుందరం, బాజీ, మరీదు పండు, ఆకి రెడ్డి ప్రసాద్,తమ్మన సాంబశివరావు, గూడెల్లి లక్ష్మీనారాయణ,ఊడా కొండయ్య, మిడత నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సుప్రయాణం

## - జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ప్రకటన

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఏలూరు జిల్లాలో దివ్యంగులకు ఉచిత బస్సు ప్రయాణం 'దివ్యాంగ శక్తి ' పధకాన్ని ఈనెల 18వ తేదీ ఉదయం 11. 30 ని.లకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి భీమడోలు మండలం సత్యనారాయణపురం గ్రామంలో ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం సత్యనారాయణపురం నుండి ఏలూరు వరకు వారితో కలిసి ప్రయాణిస్తార అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దివ్యాంగులను వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకుంటామని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# 22ఏ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టీకరణ



కైకలూరు నియోజకవర్గంలో 22ఏ భూ సమస్యలపై సర్వే నంబర్ల వారీగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ కు తెలిపారు. జిల్లాలో 22 ఏ భూ సమస్యల పరిష్కారాలపై మంగళవారం భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో 22 ఏ భూ సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో సర్వే నెంబర్ల వారీగా పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన సమయంలో కైకలూరు నియోజకవర్గం ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి ఏలూరు జిల్లాలో చేరిందన్నారు. కైకలూరు నియోజకవర్గంలోని ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో 22 ఏ భూ సమస్యలకు సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సిఎస్ కి తెలియజేశారు.జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

# 2 కిలోల గంజాయి పట్టివేత నిందితుడు రిమాండ్

శ్రీకాళహస్తి, మార్చి 17 (గాయత్రి వార్తలు):రిపోర్టర్ : రంజిత్



పట్టణంలోని కైలాసగిరి కాలనీలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని రెండో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. టూ టౌన్ సీఐ నాగరాజు మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా బంగారమ్మ దేవాలయం సమీపంలోని కైలాసగిరి కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడు రాష్ట్రం కాంచీపురం జిల్లా తన్నీరు గ్రామానికి చెందిన పెరుమాళ్ వేణుగోపాల్ (64) గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే దాడులు నిర్వహించిన పోలీసులు అతని వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని, మత్తు పదార్థాల రవాణా లేదా విక్రయాలపై సమాచారం అందించాలని ఆయన కోరారు. మత్తు పదార్థాల వల్ల యువత చెడు దారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని, వాటి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ చర్యల్లో పోలీసులు రమేష్, బాబు, అప్పలరాజు, హరీష్, నందకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పానగల్ దర్గాలో ఘనంగా ఇఫ్తార్ విందు

శ్రీకాళహస్తి, మార్చి 17, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



రంజాన్ మాసం సందర్భంగా శ్రీకాళహస్తి పానగల్ దర్గాకు అనుబంధమైన మసీదులో ఈరోజు దర్గా ఉరుస్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించబడింది. కమిటీ అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా ఈ విందును ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్ష ముగిసిన అనంతరం ఈ కార్యక్రమం భక్తి, ఆనంద వాతావరణంలో జరిగింది. మత పెద్దలు, దర్గా ఉరుస్ కమిటీ సభ్యులు గుమ్మల్ల రాజేశ్వరరావు, ఉదయ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పరస్పర సౌహార్దత, సోదరభావం మరింత బలపడాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# మాచవరం హైస్కూల్ లో ఎమ్మెల్యే ఇంటూరి ఆకస్మిక తనిఖీ

- వసతులు పరిశీలించిన నాగేశ్వరరావు
- మెనూ సక్రమంగా పాటించాలని ఉపాధ్యాయులకు సూచన





**గాయత్రి వార్తలు**
కందుకూరు మండలం మాచవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు నిశితంగా పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం, మెనూ అమలు, బియ్యం ఇతర స్టాక్ వివరాలను గమనించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా, రుచి మరియు నాణ్యత ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలు బాగా రాస్తున్నారా అని అడుగుతూ వారికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు ఇన్చార్జ్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే స్కూల్ భవనం స్లాబ్ అక్కడక్కడా దెబ్బతిని ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి, వెంటనే పరమతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు నార్నె రోశయ్య, స్థానిక నాయకులు చిరంజీవి రెడ్డి ఉన్నారు.

# సీఎం సందేశాన్ని రైతులకు చదివి వినిపించిన మండల వ్యవసాయాధికారి పి మధుబాబు





**గాయత్రి వార్తలు**
మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి గ్రామంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి పి. మధుబాబు గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు సందేశాన్ని రైతులకు, ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎలినినో ప్రభావం వల్ల వర్షపాతం లోపాలు ఏర్పడే అవకాశాలు, పశ్చిమ ఆసియా ప్రాంతంలో జరుగుతున్న యుద్ధాల ప్రభావం వ్యవసాయ రంగంపై పడే అవకాశాల గురించి వివరించారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాల గురించి తెలియజేస్తూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు ఈ కార్యక్రమంలో చావా చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరుల సౌకర్యార్థం ముందస్తు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి





**గాయత్రి వార్తలు**
పవిత్ర రంజాన్ మాసం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫిత్ర్ ప్రార్థనలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలనే సంకల్పంతో కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఇందులో భాగంగా ఆయన కనిగిరి పట్టణంలోని స్థానిక ముస్లిం ఖబరాస్తాన్ మరియు ఈద్గాలను స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు.?ఈ పర్యటనలో ఆయన ఈద్గా పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రార్థనలకు వచ్చే వేలాది మందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రార్థనల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.?ముస్లిం సోదరులతో మాట్లాడిన ఎమ్మెల్యే, పండుగ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం మరియు యంత్రాంగం తరపున అన్ని విధాలా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారు చూపిన ఈ చొరవపై స్థానిక ముస్లిం సమాజం హర్షం వ్యక్తం చేసింది.

# ప్రజా సమస్యలు సత్వర పరిష్కామే లక్ష్యం...

- శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు





**గాయత్రి వార్తలు**
గిద్దలూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యలయం లో సోమవారం నాడు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల వద్ద నుండి ఆయన స్వయంగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధానంగా తల్లికి వందనం, పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, భూ సంబంధిత సమస్యలపై ప్రజలు శాసనసభ్యులు కు విన్నవించుకున్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే శాసనసభ్యులు సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమిని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమంలో బోయిన రాయుడు

**గాయత్రి వార్తలు**
మండల కేంద్రంలోని చంద్రశేఖరపురం రామాలయం వీధిలో కొట్టుడు బోరింగ్ చెడిపోవడంతో నెలకొన్న నీటి సమస్యకు టిడిపి యువనేత బోయిన రాయుడు చొరవతో పరిష్కారం లభించింది. బోరింగ్ చెడిపోవడంతో పైపులు లాగడానికి మనుషులు దొరకక



ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న బోయిన రాయుడు వెంటనే స్పందించి సిఎస్పురం పంచాయతీ సెక్రెటరీ శ్రీహరితో మాట్లాడి, మెకానిక్ లింగయ్యను తీసుకువెళ్లారు. అనంతరం స్నేహితులను పిలిపించుకొని వారి సహకారంతో పైపులను లాగించి బోరింగ్ మరమ్మత్తు పనులు చేపట్టించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా బోయిన రాయుడు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే గుర్తించి స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. రామాలయం వీధి ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన వెంటనే రిపేరు చేయించినట్లు తెలిపారు బోరింగ్ రిపేరు పూర్తయి నీటి సమస్య తీరడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, బోయిన రాయుడు సేవా కార్యక్రమాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో తోట పవన్, చిందే సాయి, గ్రంధి సాయి, మెకానిక్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రేపటి పర్యటన వివరాలు

రంజాన్ తోఫా పంపిణీ మరియు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

**గాయత్రి వార్తలు**
నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని పలు సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఎమ్మెల్యే గారు ముందుగా ఉదయం 10 గంటలకు కందుకూరు పట్టణంలోని పోతురాజుమిట్ట వద్ద గల షాదీఖానాకు చేరుకుంటారు. అక్కడ మొబైల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సలాం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ఆయన



పాల్గొని, ముస్లిం సోదరులకు తోఫాలను అందజేస్తారు.?అనంతరం ఉదయం 11 గంటలకు కందుకూరు ఆర్టీసీ (=ఙ) డిపోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొంటారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరడమైనది.

# గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించాలి

- ఎంఈఓ రాజాల కొండారెడ్డి

**గాయత్రి వార్తలు**



మండలంలోని ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో గ్యారంటీడ్ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రం సి.ఎస్.పురం లోని ప్రాథమిక పాఠశాల లను ఆయన సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలు విధానాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో బోధన తీరును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తేనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ అమల్లో భాగంగా బుధవారం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని, శనివారం క్లస్టర్ స్థాయిలో, ఈ నెల 24వ తేదీన మండల స్థాయిలో ప్రతిభా సామర్థ్య పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల, జిల్లా స్థాయి విజేతలకు సర్టిఫికెట్లు మరియు మెమోంటోలు అందజేయనున్నట్లు తెలిపారు ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో నిర్వహించి నూరు శాతం నమోదు నిలకడ సాధించాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు సూచించారు

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి



**గాయత్రి వార్తలు**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. విగ్రహ ప్రతిష్ఠాపన పనులు జరుగుతున్న తీరును ఆయన దగ్గరుండి పరిశీలించి, నిర్మాణంలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అధికారులకు మరియు సంబంధిత సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుడు అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఆయన గౌరవార్థం ఈ విగ్రహాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలందరూ గర్వించేలా ఈ విగ్రహం మరియు దాని పరిసరాల అభివృద్ధి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.